ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ మార్చి 9-వ తేదీ, ఆదివారము

అర్థరహిత కవిత్వం: ఒక సమర్థన

శ్రీ జ్యోతి స్వరూప్ శాస్త్రానా

సౌందర్యకాంక్ష, అనూయకత్వం, నవ్వులాటలు, ఇవి మనవి, తిక్కన జీవితమంతా హాస్యాస్పదమైన విచిత్రాభినయంగా వున్న దన్నమాట వింటే నియంతృత్వాధికారమేదైనా మండిపడుతుంది, కార్మిక నియంతృత్వం కానివ్వండి, మరో సమష్టి నియంతృత్వం యేదైనా కానివ్వండి ఈ సమష్టి నియంతృత్వాలు జీవితాన్ని సహజ సౌహార్దతితో ఆనందించలేవు అయితే దేవుళ్లయినా కావాలి, లేక పోతే వశించేనాపోవాలి అనిధారాప్రతిం పూనాలి, లేదా అహంయిత్యంగా చావాలి మాతృదేశాన్ని ప్రేమించాలనిండేగాని, యెల్లాయి, ప్రలాయి వగైరా వ్యక్తులతో మనకి పోల్కయం వుండకూడదు ఇక ఒక వ్యక్తిని ప్రేమించుకున్నాం అంటే అదిష్టాయిలో మరోవ్యక్తి కెవర్నీ ప్రేమించకుండా వుండాలి; మానవ జాతిని ప్రేమించుకున్నామంటే అందుకు అవసరమైతే స్నేహితుల సందర్భాన్ని బలిచెట్టటానికి కూడా సిద్ధంగా వుండాలి; జాతిపట్ల వుండే అనురాగం ఇంకని మరిచిపోవాలి మనలో వుండే మానవత్వాన్ని నశింపచేసి పరజాతిని పురుగులక్రింద తీయాలు చేసే యీ ప్రచార కార్యక్రమం, సైకవదశ మంటే ప్రారంభిస్తోంది 'బ్రతిమన్న ప్రేమించు, స్టాలిన్ను ప్రేమించు, భరతమాతను ప్రేమించు, అంతేగాని తుమ్మాయినీ జగ్గాయినీ ప్రేమించకు' ఇవీ ప్రచారాలు

ప్రపంచంలో అన్యాయం వుంది, అందుచేత అతి గంభీరంగా ముఖం బిగించుకుని ప్రపంచంమీద సర్వత్రా ముఖంగా నిరంతర దండయాత్రకు పూనుకోవాలి బ్రతికి వున్నంతకాలం పళ్లు కొరుకుతూ కత్తులు నూరుతూ కూర్చొవాలి జగత్తులో వెకు తోపాటు మంచికూడా కొంత వుందనీ, ప్రపంచమంటే కేవలం పర్వం వెకుతో నిండిన ఒకటో అంతంలేని ఎడారిగాని, మంచితోనిండిన పంట చేనుగాని కాదనీ, మానవులలో మంచి చెడూ రెండూ వుంటాయనీ—ఈ జాపకు అభిప్రాయాల నన్నిటినీ దంపుకోవాలి అన్యాయంమీద పాగించే సర్వత్రా ముఖదండయాత్రలో ఉన్న మంచిని కూడా నిర్మూలించి పారేయ్యాలి, ఎలుకకోసం ఇల్లుచిచ్చుపెట్టుకోవాలి,

అర్థరహిత సాహిత్యసీమ కేవలం ఇంకుకు భిన్నమైంది అది వెలుగు నీడల విచిత్రసంచారం, జీవితంలో పొడి నూపే ఒడిదుడుకులు పనికందుల అనూయకపు నవ్వులపకపకలలో మునిగి తెప్పకలవ లేలుతూవుంటే ఇలాంటినవ్వులు నియంతృత్వాధికారాలలోపనికిరావు, సౌందర్యవస్యాసులు గొడ్డుమాంసంలా

కాల్చటంమాని నేస్తాం, మధు సేవకు వ్యక్తి చెబుతాం, అడవార్ళను చెంత చేరనీకుండా ఘోటకబ్రహ్మచర్యానికి పూనుకుంటాం జీవితంలో వుండే ఇలాంటి చిన్నిచిన్న ఆనందాలన్నిటినీ తంపుకుని, నిర్గంధని రామయణా, పవిత్రతా పరిశోభితమూ అయిన ఒక బ్రహ్మాండమైన 'ఎయిర్ కండిషన్డ్' స్వర్గాన్ని నిర్మించామే అనుకోండి దాని ప్రయోజనమేమిటి అని జనా ప్రశ్న మనిషి పులకిస్తూ మనకు మరిచి జాట్యంచేసి పకపకలాడలేని వాడు తుచ్ఛస్వర్గాలవల్ల ప్రయోజనం యేమిటి? మనం జీవనమరణసంధ్యలో పోరాడుతున్నమాట నిజమే మనలో చాలామంది మోయలేని కొడివి బుజాన వేసుకుని ఈ గానుగ రాళ్లను తిప్పలేక పతనమతిమాతున్నామన్న సంగతికూడా నిజమే కాని, ఈ గానుగరాళ్ళే జీవితమనీ ఈ కాడే మానవుని విధి నిర్ణయమని భ్రమపడటం కేవలం పొరపాటు ప్రపంచంలో అహంయిత్యిపు పెద్దపుర్రూ, దుర్వాంధల నిశాచాలూ అనామా దౌర్జన్యాలతో మనుషుల్ని పీక్కుతిని తోకేశ్యూ వున్నాయి గనక అతి జాగరూకులవై, తూటాలు అమర్చిన పిస్టలు సర్వదా చేతో బుచ్చుకు తిరగాలనటం బాగానే వుంది, ఇంతా ఈ దుర్గమారణ్యానబడి వేటాడిన అనంతరంకూడా, తుపాకి ధ్వనుల తణగుణధ్వనీ మృత్యువూ మనవో మరో ఆనందమేదీ లభించని పక్షంలో, ఈ పిస్టలు పుచ్చుకు తిరగట మెందుకు, పులిని కొట్టిచంపటమో, మనం దానికి ఆహారంకావటమో, ఈరకడం తనం ఎందుకు? మనిషి యెంగుకు జీవిస్తున్నాడు? జీవించటంలో ఏదో కొంత ఆనందంవుంది గనక నే మనం అలాంటి అవకాశం లేకుండా చేసి నప్పుడు యింకా జీవించవలసిన అవసరమేమిటి నవాతినవాదుల ధోరణికంటే, ఈ సమష్టి నియంతృత్వాల ధోరణి మరింత అధ్వాన్నంగా వుంటుంది పిల్లల్లో వచ్చిన బాధేంటంటే అవన్నీ మించిన అతితార్కిక ధోరణి మానవత్వాన్ని మనహాయించి చెడుతెరిగిన ఈ అతితార్కిక ధోరణితో మనిషికి పిచ్చులూ పెరులూ పుట్టుకొస్తయ్ మానవుడు బ్రతికటానికి కొన్ని సమస్యలు చిన్నిచిన్ని ఆనందాలన్నీ తార్కిక జ్ఞానంతో యుక్తాయుక్తములని నిర్ణయించదగినవికావు మనం ఒక మనిషిని మరోమనిషి కంటె యెక్కువగా ప్రేమించుకోం; దానికి కారణమేమిటంటే, యేమిటి సమాధానం? బాగా కష్టపడి అలసిపోయినప్పుడు, కాసేపు స్వేచ్ఛగా కూర్చుని చుట్ట కాలుస్తాం లేదా రెండుజోస్సుల పానీయమేదేనా పుచ్చుకుంటాం ఇవన్నీ యతి క్తాయుక్త పరిజ్ఞానంతో ఆలోచించి చేస్తున్న పనులేనా వాస్తవానికి మానవుడు దుఃఖిగా వుండటానికి అనేక కారణాలు కనుపించుతున్నయ్ గాని సంతోషిగా వుండటానికి కారణాలు నిరూపించలేం నేను కుద్ధ తెలివి తక్కువ వద్దమ్మనేకావచ్చు, కాని సంతోషంగా వుండటానికి ఎలాటి అధ్యంతరమూలేదు క్షూలంగా ఆలోచించితే, జీవితానందానికి సంబంధించిన సమస్త విషయాలూ అర్థరహిత మైనవేనని నా పరమనిశ్చయం జీవితం తార్కికజ్ఞానానికి అతీతమైంది కేవలం తార్కికజ్ఞానాన్ని ఆధారంచేసుకుని బ్రతుకదలిస్తే మానవజాతికి సమష్టిగా ఆత్మహత్య చేసుకోవటం మినహా మరో గమ్యస్థానం కనుపించదు మానవులు బ్రతుకుతున్నారంటే, జీవశాస్త్రపేత్తలు తమశాస్త్ర పరిశోధనలకు సీమకుందేళ్ల నుపయోగించినట్టుగా, మానవ వ్యవస్థానిర్మాణ బాధ్యతను స్వయంగా నెత్తి నేసుకున్న ఇంజనీర్లు తమ పరిశోధనా ప్రయోజనాలకు ప్రయోగ పరికరాలుగా వాడుకోడానికేనా? పిల్లలు రాళ్లుపేని కొట్టడానికి కప్పలు బ్రతుకుతున్నాయనడం ఎలాంటిదో ఇది అలాంటిది పిల్లగాళ్లు సీతాకోకచిలుకల్ని పట్టుకుని, దాన్ని యథాతథంగా కాగితమీద అంటించి ఎంతో ఆనందించుతారు కాని సీతాకోకచిలుక బ్రతుకుతున్నది కేవలం, పిల్లల ఆనందం పరమార్థంగా ఈ హింసాకాండకురికొనటానికికాదు సీతాకోకచిలుక దృష్టినుంచి అలోచించితే, ఈ అత్యాచారం నుంచి తనమతిని కాపాడుకోవటానికి ప్రయత్నించటం ఎంతో అవసరం అలాగే నిరాశావిస్ఫోటనాలలో మునిగిపోకుండా నిలబడి దౌర్జన్యాన్ని రెదుర్కోవలసిందే కాని ఈ నరాల యుద్ధానికి అనంతరం ఎన్నో అమూల్యమైన ఆనందాలను అనుభవించాలనే ఉద్దేశంతోనే మనం రంగంలోకి దిగుతున్నామనే విషయం మరచిపోగూడదు

మానవ జీవితంలోవున్న మహోత్కృష్టమైనదంతా, అత్యంత స్వల్ప విషయాలను అంటిపెట్టుకునివుంది—నవ్వులూ, జాట్యాలూ అనూయకత్వం ఇత్యాదియః ఈ అర్థరహిత ఆనందాలనో నిండివున్న, బాలిక ప్రపంచం, ఏకాస్టికా, మార్కుస్లు నిర్మించే మహా విశ్వాసాలకంటే పదిరెట్లు అర్థయుతమైనదంటాను అంటే ప్రపంచంమీద చిరకీర్తిపుట్టి పదిపాటలుమాని భిక్షులుగా తిరగమని గాదు, చిన్న పిలలు మోస్తరుగా వుండటానికి, మందులూ మాకు ఏరా! జాతిని చేసుకుంటావురా! ఊరంతాతిరిగి తను కడుతున్న గాలిమేడలను, తను కంటున్న తీయని కలలు స్నేహితులకు వర్ణించి చెప్పి వచ్చిన కౌమేశ్వరరావును తిట్టి అడిగింది

కౌముకు విసుగనిపించి ఏమిటి దీ వెర్రిగోల? ఇరవయ్యోపడిలో పడే వరికి పెళ్ళి, పెళ్ళి, పెళ్ళి, పెళ్ళి చేసుకోకపోతే వచ్చిన చిక్కేమిటో! కౌము నిరహంతో అందముందని గుర్తించాడు ఏవస్తువైనా దూరంగా ఉంటే ఆశలు రేకెత్తిస్తూంటే దే ఆనందం ఎంతసుందరమైన వస్తువైనా చేతిలో పడేవరికి దాని ప్రత్యేకతను కోల్పోతుంది ఈవగ్గ వత్యాన్ని గుర్తించిన కౌముకు కొంతకాలం ఆ అమ్మాయిని ఈ అమ్మాయినిగురించి ఆలోచిస్తూ ఆనంద మనుభవించటం ఉత్తమంకాని పెళ్ళిచేసుకోటం మంచిదికాదని అనిపించింది 'అంతకోందరెంగుకమ్మా! నేను బి ఏ ప్యాసయి ఉద్యోగం సంపాదిస్తేగాని పెళ్ళాడేను' అన్నాడు తింగా చెప్పేశాడు

తిట్టినమనుకష్టపడింది తోజా ఇలాగే అంటాడు ఒక్కగానొక్క కొడుకుకాను అతనికి వివాహంచేసి కొడుకూ కోడలూ కలిసిమెలిసి ఉంటూంటేచూసి మురిసిపోదామనుకుంది కాని తినపదార్థాలం అనుకూలంగా లేదు ఎలాగైనా ఒప్పించ వలసిన బాధ్యత ఆమె మీదుంది

నవు పరీక్ష పాసవకపోతే పెళా? నవ్వుతుందనా భయపడుతున్నావు పరిహాయనా! నువ్వు పాసవకపోవటమేమిట్రా? రత్రిబగళ్లు కష్టపడి చదివావు టేబుల్ త్రాగి మరీచదివావు మీన్న ఉంటే నాకేబాధ లేకపోయేదిరా కాని నారాతి ఎవరంచేస్తారు? బి ఏ చదువుకున్న వాడికి ఉద్యోగం దొరక్క పోవడమేమిటిరా? చూడు ఆదంద్రయ్యకొడుక్కి ఇంటర్ పాసవటంతోనే రెండువందల ఉద్యోగం దొరికింది. బి ఏ చదివిన నీకెందుకు దొరకదు? అకారణంగా దిగులు పడతానెందుకు?

ఈసమాధానం కౌముకు తృప్తికలిగించలేదు

చంద్రయ్య జమీందారు పైగామంత్రిగారికి స్నేహితుడు మరి వేనో? బాధతో ప్రశ్నించాడుకౌము. అదృష్టముంటే అదే వస్తుంది ఇంకో జాతిని చేసుకోవూ! కొంత సద్బలేదన్నావు పోనీ నవల్ల గాఉంటుంది కనక వద్దన్నావు మరి జాతికేం? రత్నం లాటి పిల్ల అప్సరస లా గుంటుంది మంచి మర్యాదస్తుల కుటుంబం ఎల్ల చాలా మంచిది కట్నంఏమీ యివ్వలేక పోయినా సలక్షణమైన కుటుంబంలో సంబంధమే చాలా

చివరిమాట కౌముకు ఆనందాన్నీ, ఆశ్చర్యాన్ని కలిగించింది కట్నాలు పుచ్చుకోకుండా పెళ్ళి జరగట మేమిటి? వధూవరులు కిష్టం లేక పోయినా కట్నం కోసమని ఎన్ని పెళ్లిళ్లు జరగటం లేదు? కౌము, తల్లితో కట్నాలు పుచ్చుకోకూడదని జాదించలేదే! తల్లికి బుద్ధిచెప్పలేదే! తన సంస్కరణాభిలాష మనంతా విభరింద లేదే! అయినా తల్లి గుర్తించింది ఎదుటి కుటుంబాలుపడే అవస్థను గుర్తించి జాలిపడేకన్నా ఆమెలో వుంది అభివృద్ధికి రాదలచిన కుటుంబాలు గుణగణాల కధికంగా తావిస్తాయి తల్లి హృదయం అతనికి వచ్చింది తల్లి బాధతో అన్న మాటలు విన్న తరువాత ఇక మొండి చేయటం భావ్యంగాదని పించింది ఏ జాడో ఒకవాడు సంసార సాగరంలో కాలు పెట్టవలసిందేగా! తిప్పించుకు పోదామనుకుంటే లోకం చాలా విరుదులంట గడుతుంది

ఇక తమ్ము అన్నాడు కౌము తలి

లూ రాచ మీపాలు ఉండిపోయేట్టు చేసుకుని చేతులమీదా కాళ్లమీదా బుజ్జిగాళ్లలా పాకాడనుకోగాదు శైశవ ప్రపంచంలోవుండే సౌందర్య అనూయకత్వాలను తంపుకోగూడదనటాను.

మనకున్న సమస్య అల్లా ఒక్కటే-మానవులుగా బ్రతికగలగటం—అర్థరహిత సాహిత్యం ఇదే సందేశాన్ని అందజేస్తున్నది ఉన్నదురదృష్టమల్లా ఏవిటంటే ఈ సాహిత్యం బహుళంగా ఉత్పన్నం కావటంలేదు

జీవితంలోనూ, వాఙ్మయంలోనూ కూడా, అసభ్యతను, కుళ్లునుపమర్థించటానికి, అనితోక్తంతతో పూనుకుని ఎన్నో మహాసిద్ధాంతాలు తయారు చేస్తున్నారు దొంగలుబు, పవ్యాసులు, వేదాంతులు, మొండివాణీ జీవితిపు నవబత్ భావా బళ్లమీదయెక్కి అధికార సిద్ధాంతాల బాజాలు బజాయిస్తున్నారు పిరిపిరి సిద్ధాంతాలు, అదర్శాలు, అబద్ధాలు జనానికి నచ్చ చెప్పటానికి, పారవశ్యం, కళలూ, వేదాంతాలు నిచ్చలనిడిగా వాడిబడుతున్నయ్ హత్యచేయటం గొరవనీయమైన విషయంగా సమర్థించబడుతోంది ఈబాజాభజంత్రీల హంగామా యాపత్తూ మానవోద్ధరణపేర పాసుతోంది ఈ సందర్భగోళంలో చెవులు తడికెలుగట్టి మతిచెడకుండా వుండాలంటే జాపు ఒకటి రెండు పంక్తుల అర్థరహితకవిత అవసరం!

"స్టీట్స్మన్"

వెలుగు: చీకటి

శ్రీ ఆర్. యం. చిదంబరం

హృదయ ముప్పొంగింది

పెళ్ళి మహా వైభవంగా జరిగింది సుహాసా నందం కలిగింది కౌముకు పెళ్ళిని యిరగా చూపి ఒకా శోక సముద్రంలో పడద్రోస్తు న్నా నన్న విషయం కౌముకు జ్ఞప్తి రాలేదు పెళ్ళి పీటలమీద కూర్చున్న స్వరూపు జానకి ముందర పడవాన్ని తిలకిస్తూ కాలం గడిపాడు. పురోహితుడు పది పాట్లు తిట్టిపిలిచి స్వృహ కలిగించవలసిన చ్చింది పురోహితుడెందుకో నవ్వుకున్నాడు

పెళ్ళి కూతురు గది లో ఒక మూల తలవంచుకుని నిలబడుతుంది తిలయిత్తటానికైనా ధైర్యంలేని స్థితిలో ఉంటాడు కౌము కుర్చీలో కూర్చుని తదేక ధ్యానంతో ఆమె కేసే చూస్తున్నాడు ఆమె ముఖభంగిమలను నిలువుటద్దంలో పరికిస్తున్నాడు ఆ విషయాన్ని గమనించిన పెళ్ళికూతురింకా తలవంచింది ఎంతసేపీ మూగసంభాషణ? అసలు ఈ కాలంలో ఇంత సిగ్గుపడే పెళ్ళికూతు రెవరున్నారు? ఆమే ముందుమాట్లాడాలి తాను మాట్లాడకూడదను కున్నాడు కౌము. ఆమె పైకి సిగ్గుతో కనబడుతున్నా లోపల ఆనందోత్సాహం కలుగుతున్నాయి

కౌము లేచాడు ఆమె దగ్గరకు వెళ్ళాడు జానకి! అని పిలిచాడు ఉద్గద్గస్వరంతో ఆమె నవ్వుకుంది అతని యెదలో ఆనందం తాండవించి అతిని స్వర్గానికి కొనిపోయింది జీవితాంతంవరకూ మనిద్దరూ కలిసుండాలనే కాదు మనం మరచిపోయా జానకి ఇలాగే సిగ్గుపడుతూ ఉంటావా? అని అడిగాడు కౌము దానికి కూడా ఆమె చిరునవ్వే సమాధానం

'ఆనందం' అనే దనుభవిస్తున్నాడు కౌము ఎదలో ఒకవైపున ఏదోభారం కనిపిస్తోంది అదిభయం! భవిష్యత్ను గూర్చిన భయం!

కౌమేశ్వరరావు! రిజల్టు పడ్డాయి పోయిమూడోయ్ మిత్రుడు రమణ వచ్చి సమాచారం అందిచ్చిపోయాడు.

కౌము సేమనుకు పరుగెత్తాడు అప్పటికే పేపర్లన్నీ అమ్ముడుపోయాయి ఒక పెద్దమనిషి దగ్గర పేపరడిగి తీసుకున్నాడు తన నెంబరుకోసం వెదకాడు తన నెంబరుంది! కాని ఫస్టుక్లాసులో లేదు సెకండుక్లాసులో లేదు థర్డుక్లాసులో ఉంది! అతనిలో అశాంతి ప్రబలింది కనీసం సెకండు క్లాసయినా వస్తుందని అశించాడు భ్రమ అయింది ఇంటిముఖం పట్టాడు జానకి ఆత్రంతో అతనికోసం ఎదురుచూస్తోంది

పరీక్ష ఏమయింది? కొంపెగా నవ్వుతూ ప్రశ్నించింది ఆ నవ్వుతిన్ని పరిహసించినట్లనిపించింది. అతని అళ్ళి మూసం దెబ్బతిన్నది

ఏదో ప్యాసయాను అన్నాడు

ఎక్కాడు?

మూడోక్లాసు

అందుకే గాబోలు మహావిచారంగా ఉన్నాడు పోనిద్దురూ! ఎన్నిచదువులు చదివితే మాత్రం ఏం లాభం? మీరు కష్టపడి చదివారు అనించిందికాదు దాని కవకరంచేస్తారు? అదృష్టముంటే మంచి ఉద్యోగం వస్తుంది. జానకి నవ్వుతూనే అంది తనమీద తిప్పన్నా మరొకరి మీద వేసింది తనకుశాంతి కౌతాలని బాంధించింది ఆ మెసమాధానం అతని కాశ్చర్యం కలిగించింది అతనిమిత్రుని కొక వనవాసి కీపరాలైన భార్య ఉంది అతనికి సెకండు క్లాసుకన్నా అయితే మీరు చదువులో దద్దమ్మేనన్నమాట అన్నదట. ప్రేమలోనూగౌరవంలోనూ ఆమె అమాట అనలేదు. హేళనతోను, అసహ్యంతోనుఅన్నది అమాటలో మిత్రునికి తలకొట్టి నట్లయిందట జానకి అరితిగా సంచరింపనందు కతని కనుతాపం కలిగింది

ముందున్నదిముప్పల్ పండుగ కష్టించి ఆనందమనుభవించిన కాలం వచ్చింది జీవితంలో బాల్యదశే ఉత్తమమైన దను కొన్నాడు కౌము బాల్యదశను వసంతి ఋతువుతోను, యౌవనదశను గ్రీష్మ ఋతువుతోను పోల్చుకొన అంగ్లకవి అతనికుద్యోగం లభిస్తుందన్న ఆశలేదు తనతో పాటు బి ఏ ప్యాసయిన అరవైమందికి ఉద్యోగా లెక్కడి నుండివస్తాయి? ఇంజనీరింగన్నా చదివి ఉండవలసింది బి ఏ చదివిన వాడికెత్తిమీద గుమస్తా ఉద్యోగం వ్రాసిపెట్టింది గాబోలు!

తిరిగాడు కాళ్ళరిగేటట్టు తిరిగాడు ఉద్యోగాలకోసం తిరిగాడు రెండుమూడు పోస్టులు ఖాళీగా ఉంటే తనకు ఒకటేనా లభిస్తుందని ఆశించాడు కాని కులతత్వాలు ఆకు వాతిమతిభేదాలు పక్షపాతాలు పంచిపెట్టి కోసం ప్రాణాలను సహితం బలియిచ్చే ఈ దేశంలో పుట్టిన కౌముకు ఖాళీయైన ఆ ఉద్యోగాలు కూడా దొరకలేదు

అగ్రాసుంలో వున్న శేక్ మాత్రం కౌముమీద కరుణకనబర్చాడు ఉద్యోగమిప్పానన్నాడు కాని అందైన రూపాయల తీతీ ఇప్పానన్నాడు ఏత్రోజు కనిపించనప్పుడు ఆ ఉద్యోగమే మహాభాగ్యమయింది

చెరిగిన జుట్టుతో ఇలు చేరుకున్నాడు కౌము రోజూ వచ్చే సరుధాన మే వస్తుందని ఆశించింది జానకి కాని అతని ముఖంలో ఏదో ఆనందరేఖ వాట్యంచేసోంది కొద్దిగా ఆశ జనించింది ఉద్యోగం దొరికింది శేక్ దగ్గర గుమాస్తా ఉద్యోగం. నెలకు 60 రూ జీతం అన్నాడు కౌము అతని బాధను గుర్తించింది జానకి

'ఏదోఒకటండి అనవసరంగా జీతం తక్కువని బాధ పడకండి ఖర్చులు తగ్గించుకుంటే అదే సరిపోతుంది అదృష్టముంటే ఇంకొకటి చిక్కి లభిస్తుంది. ఆడంబరంగా తిరగుమా నెట్టు వీళ్ళుల ఖర్చుచేసే వారికి ఘనశాంతి ఉంటుంది దని నేను నమ్మను' ఎంతో చక్కగా పిదార్చింది లాకి ఏ ఆడదన్నా ఇంగంటుందా? అందులోనూ పెళ్ళయిన క్రొత్తలో కి తనకు అదికావలి ఇది కొనాలిఅని గోల పెడుతుంది కౌము చెవిలో అమృతవర్షం కురిసినట్టయింది

ఉద్యోగంలో చేరాడు పనిచాలా ఎక్కువగా ఉంది అయినా యావ్వనంలో పనంగా కలిగే ఉత్సాహంతో 'జానకికోసం' అనుకుని పని చేస్తున్నాడు ముప్పైరోజులు గడచి కష్టించి అర్జన రూపాయలు తెస్తాడు. దానితో ముగ్గురి జీవితాలు గడుస్తున్నాయి ఎకరమా దీనికి రెండోదీనికి తోడవుతున్నాయి ఈకాస్త ఆధారం లాగే నూతన దంపతుల ఆశిర దరపూరితమైన జీవితం గడుస్తోంది

కాలచక్రం గిరగిర తిరుగుతోంది కౌము అలాగే ఉన్నాడు జానకి అలాగే ఉంది లోకం మారదోయింది తనతో చదువుకున్న రమణ పై అంతస్తులో ఉన్నాడు, తన మిత్రుడు గిరీశం పై మెట్టులో ఉన్నాడు అతని అసమర్థతతో గీతోఏమో మరి అతనలాగే ఉన్నాడు కౌము కుటుంబంలో నూతన వ్యక్తి ప్రవేశించాడు ముగ్ధరనుభవించేది నలుగురికి పర్వ వలసి వచ్చింది 'హోర్ లిక్స్' బిస్కట్లూ ఇవి జీవితాన్నంతా మింగేస్తున్నాయి

జానకి కూడా ఆశాతో స్థంగా ఉంది, ముందిప్పుడ్డా వుగ్గు టేచిలో చిల్లి గవ్వకూడా లేదు లోలోపల బాధపడుతూనే కాలం గడుపుతున్నాడు 'కౌము అసమర్థుడు' అంటుంది లోకం అతని అసమర్థతను రుజువుచేయుటంటే తెల్లమొహం వేస్తుంది, ఋజువులేని తీర్పులకు మాత్రం తియారవుతుంది

తల్లి జీవితంకూడా ఆఖరి పడిలో పడింది కొడుకు పడుతున్న కష్టాలను చూచి కుమిలిపోయింది జానితో ఆరోగ్యం మరి క్షీణించిపోయింది కాని ఏమాచేసే స్థితిలోలేదు

'కౌమా! ఓమాటు రామేశ్వరం వెళ్ళి వస్తే బాగుండునురా! ఆ దేవుణ్ణి చూడాలని ఎంతో కాలం నుంచీ, అనుకుంటున్నాను కాని చూడలేక పోయానురా! తల్లి ఎంత బాధతో అన్నదో అతను గుర్తించాడు తల్లి ఎన్నడూ ఏకోరికా కోరలేదు ఒక్కగానొక్క కోరిక కోరింది దానిని తీర్చలేకపోతే కాబ్రతుకు కెందుకు? కాని యెలాగే? సంసారం గడవటమే కష్టంగా ఉంది జానికితోడు రామేశ్వరంకూడా తీసికెళ్ళట మెలాగే?

'చూద్దాంలే' అన్నాడతను ఇక నిర్బంధించ లేకపోయిందా మాతృహృదయం

మరో రెండు కేలండర్లు మారాయి, ఇంట్లో మరొకడు పుట్టుకొచ్చాడు ఈసారి తేడ మనలు ఘాటంలేదు తల్లి వారాని కొకసారి రామేశ్వరం వెళ్ళాలని అడుగుతూంది 'చూద్దాం' అని సెలుకొస్తున్నాడు కాని ఈ చీకటి తెరలు విడిపోయి వెలుగు విరజిమ్మే కాలం రాదేమో!

ఆదివారం రక్తమాంసాలను పీల్చే ఆ ఉద్యోగానికి సెలవుదినం కౌముగడచిన తన జీవితాన్ని సమీక్ష చేసుకుంటున్నాడు పెళ్ళి జరిగిన క్రొత్తలో అనుభవించిన ఆనందం జ్ఞప్తికొచ్చింది కలవరపడ్డాడు తన కింకా ముంచిరోజులు రాలేదనుకున్నాడు సంసార సాగరంలో అడుగు పెట్టకూడదనుకున్నాడు కౌము నిమ్మళించింది భార్యను కట్టుకున్న పనుక ఆమె కోసం కష్టపడితీరాలి ఆపనే తనూ చేస్తున్నాడు

కొన్నికంటలు గడిస్తే మళ్ళీ ఆదరిద్రపు ఉద్యోగానికి హాజరుకావాలి యంత్రిలా పని చెయ్యాలి చీ చీ వధక బ్రతుకు, పలువు రెండుకాళ్ళ హత్య చేసుకుంటున్నారో అతని కర్థమయింది ఇక ఈ ఉద్యోగానికి రాజీనామా యివ్వాలి తిప్పదు ఆ పైజీతపు బ్రతుకు? ఏమా! అది తనకు తెలియదు ఇక తన బ్రతుకు మమ్ముళోలేదు

తిన్నగా శేక్ దగ్గరకు వెళ్ళాడు రాజీనామా పత్రం మిచ్చాడు శేక్ చదువుకొన్నాడు 'కౌమా! అనవసరంగా పొలకుండకు బ్రద్దులుకొట్టుకుంటున్నావు అనక పశ్చాత్తాప పడతావుసుమా' అని హెచ్చరించాడు శేక్

కడుపునిండని పాలకుండ ఉంటేఏం? పోతేఏం? అని చరాలున పనుదిరిగాడు కౌము ఇంటికి వచ్చాడు. అతనిముఖంలో వింత ఆనందం ప్రకాశిస్తోంది పెరిగా నవ్వుకున్నాడు జానకి దిగ్భ్రమచెందింది 'జానకీ! ఉద్యోగానికి నా కూ సంబంధం తీరిపోయింది నేటి నుండి స్వేచ్ఛ స్వేచ్ఛ జానకి గుండె వేగంగా కొట్టుకుంది 'ఏమయింది? ఉద్యోగం తీసేశారా పరిగ్గా చెప్పండి' 'ఆ వాడు తీసేదేమిటి? నేనే రాజీనామాయిచ్చాను' ఆమె తలమీద పిడుగు పడ్డట్టయింది గంపెడు సంసారాని కాధారంగా ఉన్న ఉద్యోగాన్ని చేతులారా జారవిడుచుకుని వచ్చాడు ఆ మెకు కోపం రుకుళం రెండూవచ్చాయి

'మీకు జ్ఞానం ఉందా? మేమంతా ఏమవుతామనుకున్నారు? రెండోవాడికి పళ్ళుకాలిపోతుంది మీ అమ్మకు వళ్ళే దస్త లేవలేక పోతోంది ఇంట్లో అన్నీ నిండుకున్నాయి. అన్నీ తెలుసు మీరా-ఇంగా చేశారే? మీ ఉద్దేశ్య మేమిటి?' ఇంకా ఏమేమో అన్నది అతనుమౌనంగా వేడున్నాడు 'ఏం మాట్లాడరే మా క్షేమం మీకుళ్ళ లేదా? 'నాకు తెలుసు జానకి నేను స్వతంత్రంగా - వ్యాపారం చేయదలిచాను అనుకోవడమే ఉద్యోగానికి రాజీనామా యిచ్చాను'

'వ్యాపారమా? జానికి డబ్బెక్కడనుండి వస్తోంది ఇప్పుడున్న ఆ స్వల్ప చాలవూ' అప్పుచేయను ఆ ఎకరం అమ్మేస్తాను' 'తీరిపోయింది ఇక ధరింపలేను నేనిక్కడుండలేను ఆ ఎకరం లేకపోతే ఈ పాటికి మనబ్రతుకు బ్రద్దలయ్యేది ఇక మీ యిష్టం వచ్చినట్లు చేసుకోండి. నేను వెళ్ళిపోతున్నాను' అతని హృదయంచివుక్కుమంది 'మనిద్దరం జీవితాంతం వరకు కలిసుండాలనే కాపురం మరిచావా? వన్నేం చేయమంటావు? 'అఉద్యోగంతిప్ప మనకు వేరేగతిలేదు. ఆమె యెంత బాధతో అన్నదో అతను గుర్తించాడు తన కష్టాలను పంచుకుంటున్న ఆమెబాధముందు తన బాధెంత?

'అలాగే జానకి' అని శేక్ దగ్గరకు వెళుతూ వెళ్ళాడు

ఆలోచిస్తూ వెళిగా అడుగులు వేస్తున్నాడు శేక్ దగ్గర యంత్రం కన్న అన్యాయంగా బండెడాకిరీ చేయుటానికతని హృదయ మంగీకరించటం

(రవ పేజీ చూడుడు)

రెండు మహానగరాలు

అది ఒక

వైభవోజ్వల మహాయుగం—వల్లకాటి అధ్వాన్నశకం, వెల్లివిరిసిన విజ్ఞానం—బ్రహ్మాండమూలా అజ్ఞానం, భక్తివిశ్వాసాల పరమ పరిఢవం—పరమ పాషండాల ప్రల్లద కల్లోలం ఉజ్వల చైతన్యాల ఉత్ఫుల్ల మహోదయం—అంధాంధ తమసాల అవ్యక్తనిశీథం, ఆశాకుసుమాలు పుష్పించిన అమధుర వసంతం—నైరాశ్యపు దలిగుబుళ్లు తుమకున్న శిశిరాన్యం, సర్వ సంపత్సమృద్ధి—సర్వతోముఖ క్షామం, స్వర్గానికి రాదబాట పుచ్చుకున్న జనం—నడుస్తున్నారు నరకానికి సూటిగా, అరుస్తున్నయ్ అధికార కంఠాలు, అంతా అమోఘంగా వుందని—సూక్ష్మంగా చెప్పాలంటే, నేటి పరిస్థితికి సకలుగా వుంది నాటి పరిస్థితి—

ఆ వాతావరణంలో,
లండన్ పారిస్ నగరాలను
రెంటినీ అలుముకుని సాగిన
ఉజ్వల గాథ.

A Tale of Two Cities

19 వ శతాబ్దపు ఆంగ్ల రచయితలలో అగ్రగణ్యుడుగా పరిగణింపబడిన

చార్లెస్ డికెన్స్

రచించిన ఈ మహోజ్వల గాథను

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో
సీరియల్‌గా సంవత్సరాదినుంచి పాఠకులకు
అందజేస్తున్నాం

ఇపుడే చేరినవి!

గట్టి అట్టలు (Hard Boards)

1/8" మందము, అనేకరకములలోను రంగులలోను దొరకును

గోడలకు, లోకప్పులకు, పైకప్పులకు, పార్టీషనులకు, సబ్ ఫ్లోరులకు, ఫర్నిచరుకు ఫకడోరులకు, హోర్డింగులకు, పెట్టెలు చేయుటకు, సెంటరింగుకు ఇంకను వేలకొలది అనేకపనుల కుపయోగించుము. గట్టిగాను, లేలికగాను నుండి కుళభేదుగా బాడదగిన పరికరము.

ఇనుసులేపన బోర్డులు

1/2" మందము

కుబ్బుకాకుండ చేయుటలో కప్పులకు సినిమా థియేటర్లకు, సంగీత శాలలకు, వేడితగలకుండుటకు, ఫ్యాక్టరీలకు, పక్కుపూపులకు అదర్శమైనది సరవమైన ధరలకు దొరకును

విక్రయములకు:

ఇంటర్నేషనల్ ట్రేడర్సు,
"లక్ష్మీనివాస్" ఫో. బా 187, 183 బ్రాడ్వే, మద్రాసు 1



లిస్టు మాదర్—మాయని ఉక్కుకేసు గొడ్రాజ్ రు 179/
పెదమాదర్—డిటో రు 168/
14 క్యా పౌండ్ గోల్డ్ కేసు వగా రు 470/

సుందర సీమనుండి బహుమతులు



మైసూరు చందనపు సబ్బు

స్నానపు బిళ్లలు

మైసూరుసిల్కులు

మైసూరు పర్నిచరు

సుందరమైన ప్రదర్శనము

మిక్కిలి సొగసైన సిల్కులు, మనోహర మగు సబ్బులు, టాయిలెట్ వస్తువులు, మంచి పవిత్రమగుగల ఫర్నిచరు, లెక్కలేనన్ని ఇతర వస్తువులుకలవు అన్నియు కొప్ప రకమునకు చెందినవి మీ కేది కొన్నను, మీ ధనమునకు శ్రేష్ఠమైన ప్రతిఫలము పొందగలరు

మైసూరు అనేక శామాలను తయారు చేయును.

అయితే ప్రతిదాని

బెంగుళూరులో

బెంగుళూరుకు వచ్చినప్పుడు
(1) చిక్ పేటలో కాస్త్రి హోటల్, రెస్టారెంటులో గాని
(2) సెంట్రల్ స్టేషన్ రోడ్డులో హై గ్రౌండ్సు హోటల్ లో గాని బస చేయండి మంచి భోజనము, సౌకర్యము ఆంధ్రుల సంస్థ.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

స్థాపితము : 1928

హెడ్డాఫీసు మచిలీపట్టణము

సీజను డిపాజిట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు మూడుమాసములు మొదలు ఐదు మాసముల వరకు ఈ దినపత్రిక సుదర్శనంచినవిధముగ యిచ్చుడు తీసుకొనబడును

(ఎ) రు 1,000 లు, ఆ పై మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-0-0 చొ॥ వడ్డీయిచ్చబడును
(బి) రు 10,000 లు, ఆ పై మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-4-0 చొ॥ వడ్డీయిచ్చబడును
(సి) రు 25,000 లు, ఆ పై మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-8-0 చొ॥ వడ్డీయిచ్చబడును

యిటు వంటి డిపాజిట్లన్నియు 31 3-52 తేదీ తరువరి నిలువ వుండరాదు

పి లేశ్వరపు రామచంద్రమూర్తి
ఎం ఏ, సి ఎ ఐ ఐ బి
జనరల్ మేనేజరు

పాలసుగంధ లేహ్యం

నవనెహాములు మేహపొడలు మద్దులు, తరువులు కర్మవ్యాధులు తమ్మ మలు ఇద్దమ్ము, కిళ్లనొప్పులు మొదలగు వ్యాధులను ఖండించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు బాలును 20 తులముల డబ్బీ రు 3-0-0 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద నిలయం పెరిదేవి (నెల్లూరు జిల్లా)

మద్రాసు — ఫీ
5/149, బ్రాడ్వే, జి టి మద్రాసు

బహుమతి ఏ కారణం వలన ఎంత కాలంగా విలవిలలాడుచున్నా "తుంటికి రేచని" వాడి ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా మలబద్ధకం అవవచ్చును అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్ గ్యారంటీడ్ రు 6 0 0

"దంపత్ సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది. రు 6 0-0 తాత్కాలిక గుణమిచ్చేది రు 3 0 0.

వి ఎ పి ఖర్చు 14 అణాలు ప్రత్యేకం

శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్య క్షీణత నరాల బలహీనత మందగొట్టుతనం మున్నగు వాటికి అత్యద్భుతంగా పొరదోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తేనాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3 0 0

జాబులు ఇంగ్లీషులో వ్రాయకలెను

KAVIRAJ C KABYATIRTHA
70 cornwalis street Calcutta 6

భారతదేశపుసర్వర్శనం

జె బి యస్. హాల్డేన్

మొట్టమొదటిసారిగా నేను భారతదేశపు గడ్డమీద అడుగు పెటడం 1916 డిశంబరులో యుద్ధం చెయ్యడానికి ఇరాక్ పడుతూ కొద్దికాలం మకాముగా భారతదేశంలో ఆగాను 1917 లో యుద్ధరంగంనుంచి తిరిగి వస్తూ 16 నెలలపాటు భారతదేశంలో వున్నాను ఈ 16 నూనెలలో అధికకాలం సిమా, ఢిల్లీ, పెషావరాలలో గడిపాను; అందుచేత గ్రామీణ ప్రజా ప్రాంతాలను గురించి గాని, పారిశ్రామిక ప్రజా నీకాన్ని గురించిగాని ఎక్కువగా తెలుసుకోలేకపోయాను ఏదోవిధంగా వీలు చేసుకుని, కుంభమేళా ఉత్సవాలు చూడానికి అలహాబాదు మాత్రం వెళ్లగలిగాను బ్రిటిష్ సైన్యంలోనివాణ్ణి కాబటంచేత, మానవులలో మానవుడుగా భారతీయులతో కలసి మెలసి తిరిగే పాత్రకాశం పుంజేదిగాదు బానిసత్వం లేని ప్రతివాళ్లు పన్నుద్వేషభావంతో మాసేవాళ్లు — వ్యక్తిగతంగా కాదు — భారతదేశాన్ని బాలంగా ఆక్రమించుకు కూర్చున్న విదేశీ సైన్యంతాలూకు మనిషినిగా అలా పన్ను ద్వేషించని వారల్లా కుంభమేళా ఉత్సవాన్ని దర్శించటానికి వెడుతున్న యాత్రికులాగ్కరే వాళ్లతోపాటు సహ యాత్రికుడుగా ఆదరించారు

దేశంలో ఎంతో స్వల్ప ప్రాంతాన్ని తుటుకే చూడగలిగాను, ఆ కాపలాలో నే నాకు ఈ దేశమంటే ఎంతో ఆప్యాయత కలిగింది కాని నే నున్న పరిస్థితికి నాకే చాలా సిగ్గేసింది భారతదేశానికి స్వాతంత్ర్యం లభించే వరకూ తిరిగి రాగూడదనుకున్నాను, ప్రజలలో అనేకమందితో సన్నిహితుణ్ణి కావటానికి ప్రయత్నించాను కాని 'దొరజాతికి' (పాలకజాతికి) చెందినవాణ్ణి నాతో ఎవరు మనసిచ్చి మాట్లాడుతారు?

గతమాసం, 'ఇండియన్ సైన్సు కాంగ్రెసు' అతిథిగా నేను భారతదేశానికి వచ్చాను నాతోపాటు నా భార్య కూడా వచ్చింది, నాభార్య యిక్కడ పెప్పుడూ భారతదేశం చూడ్డేదు

భారతీయులు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు బ్రిటనులో మేము మా స్వాతంత్ర్యాన్ని కొంత కోల్పోయాం, ఫ్రెంచి, పోర్చుగీసు దళాలను లెక్కలోకి తీసుకోకపోతే, భారతదేశపు గడ్డమీద ఇప్పుడు విదేశీ సేనలేవీ లేవు బ్రిటిష్ సిడగడ్డ మీద విదేశీసైన్యాలు వున్నాయ్ ఇంతేగాక, ఇతర విషయాలలో కూడా భారతీయులు మాకంటే యెక్కువ స్వాతంత్ర్యాన్ని అనుభవించుతున్నారు ఉదాహరణకు భారతదేశంలో 'నిర్బంధ సైనికసేవ' లేదు భారతదేశపు జనాభాలో, చాలా స్వల్పభాగం సైన్యంలో వున్నారు ఈనాడు ఏదేశంలోనూ అలాటి పరిస్థితిలేదు ప్రపంచశాంతిదృష్ట్యా ఆలోచించితే ఇది యెంతో ఉత్కృష్టమైన సంగతి

నాకున్న అనుభవం చాలా స్వల్పమైంది. కాని కొన్ని ప్రధానమైన మార్పులు గమనించ గలిగాను మోటారు ప్రయాణాలు ఎంతో అభివృద్ధి పెరిగి భారతదేశపు ఫీలం పరిశ్రమను ఎంతో అభివృద్ధికివచ్చి నేడు భారతచలన చిత్రపరిశ్రమ యూరప్రపంచంలోనూ ద్వితీయస్థానాన్ని సంక్రమింపచేసుకోగలిగినా, దీని సంగతి బ్రిటిష్ ప్రజలకు రక్షణతికూడా తెలీదు భారతదేశంలో తయారైన కొన్ని చిత్రాలు యెంతో ఆకర్షణతంగా వున్నాయ్ అత్యంత ప్రధానమైన మరో అద్భుత విషయం విద్యాధికులైన మధ్యతరగతి ప్రజలలో, మనిషికీ మనిషికీ సంబంధంలేకుండా పేరుచేసే, కులతత్వాన్ని నశించిపోవటం అశేషయితర ప్రయోజనాలతోపాటు, యీ అద్భుత విషయాన్ని సాధించిన మహామహుడు మహాత్మాగాంధి దిగువ తరగతి ప్రజలలో కూడా, ఈ విభేదాలు, ఇక్కడికి 30 సంవత్సరాలనాటి పరిస్థితితో పోల్చిచూస్తే యెంతో తగ్గిపోయినై

దురదృష్టవశాత్తూ, ఆర్థిక వ్యత్యాసాలమాత్రం ఇంకా 30 సంవత్సరాలనాడు యెలా వున్నాయో ఈనాడూ అలానే వున్నాయ్ బ్రిటనులోమాత్రం ఈ 30 సంవత్సరాలలోనూ యెంతో మార్పు వచ్చింది ఏది యేమైనా, దక్షిణ భారతంలో జ్వలించుతున్న కమ్యూనిజాన్ని కాంగ్రెసు పార్టీ, నెహ్రూ, గుర్తించటంమీద భారతదేశపు భవిష్యత్తు ఆధారపడివుంది అలా జరక్క ఉపేక్షించితే నైనాలో వచ్చిన పరిణామాలు రావచ్చు నెహ్రూ గనుక తన పోలిటికల్ సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకురాకపోటానికి తీవ్రంగా కృషిచేస్తే, అలాంటి పరిస్థితి యేర్పడటానికి అవకాశం లేకపోవచ్చు

భారతదేశంలో జనాభా పెరుగుదల విస్తారంగా వుండటం అదో 'ఫామిన్' అయింది కొన్ని ప్రాంతాల విషయంలో ఈ మాట నిజమేకావచ్చు; కాని యితర ప్రాంతాల విషయంలో, జనాభా పెరిగిందనటంకంటే వ్యవసాయం అభివృద్ధి చెందలేదనటం సమంజసం పశ్చిమ బెంగాలు జనాభా పత్తిడి కంటే, దక్షిణ భారతంలో వున్న భూరెవెనిలన్లు నిన్న యెక్కువగా అక్షరించాయి

ఇక సంస్కృతి విషయంలో, యూరోప్ కొత్తదనంగానే, భారతదేశానికి కూడా 4,000 సంవత్సరాలనుంచీ పెంపొందుతున్న అతి ప్రాచీనమైన సంస్కృతి వుంది విద్యాధికులైన భారతీయులూ, యూరపియనులూ కూడా తమ తమ చరిత్రలలోని కొన్ని కొన్ని ఘటనాలను చూసుకుని పిస్గపడుతున్నారు కొన్ని కొన్ని ఘట్టాలను చూసుకుని గర్వపడుతున్నారు అలాగే వదు పుకున్న యూరపియనులూ, హిందువులూ, ఒకరి మతాలలో ఒకరికి కొన్ని కొన్ని లోపాలు కనుపించుతున్నా, ఒకరి మత సంస్కృతులను ఒకరు అభినందించ కలుగుతున్నారు ఉదాహరణకు, బాభార్య, 'న్యూయార్కులో వున్నప్పటికంటే, కాశీలో వున్నప్పుడు యింటికాడ వున్నట్టు హాయిగావుంది' అన్నది నిజానికి మహమ్మదీయ మతసిద్ధాంతాలు మాకు సన్నిహితంగా వుంటై, కాని అరబ్బీభాషరానివాళ్ళవాళ్ల సంస్కృతిని అర్థం చేసుకోగలగటం కష్టం

భారతదేశపు జాగరితను విమర్శిస్తూ కొందరు చేస్తున్న విమర్శలు, భారతీయులకేగాక నాకుకూడా కోపకారణంగా వున్నాయ్ ఒక అమెరికన్ పత్రికలో ఒక ప్రసిద్ధ రాజకీయ పత్రవాసిన దానిలోనుంచి ఒకటిరెండు ఉదాహరణలను ఎత్తి చూపుతాను 'శివ సంస్కారంలో హిందువులు అనుసరించుతున్న పద్ధతి దౌర్భాగ్యకరంగా వుంది' అన్నాడాయన నాకు మాత్రం శవన్ని పూడ్చిపెట్టడంకంటే, దహనం చెయ్యటం, ఆరోగ్య మంత్రాల దృష్ట్యా చూచినా మరింత పద్ధతిగా తోచింది ఆయన ఎద్దుబళ్ళను కూడా విమర్శించాడు 'ఎద్దుబళ్ళయూలంగా, మోటారులు వగైరా త్వరితగతిని పోయే రాకపోక సాధనాలకు చాలా అభ్యంతరం కలుగుతోంది' అన్నాడు ఈ సందర్భంలో, ఆయన అమెరికా మోటారు ప్రమాదాలసంఖ్య ఇప్పటికి పదిలక్షలకు అందుకున్నదన్న విషయం విడిచిపెట్టాడు బహుశా వచ్చే 50 సం॥ లోనే ఎద్దుబళ్ళ ఉనికినిబట్టి భారతదేశంలో, 10 లక్షల ప్రాణాలు కాపాడబడటానికి సాధకాశం లభించవచ్చు

భారతీయులు గనుక గొడ్డుమాంసం తినటం మొదలు పెడితే దేశానికి వున్న ఆర్థికమైన యిబ్బందులన్నీ తీరిపోతాయి అని కొందరు మా వాళ్ళు అంటారు నిజానికి, యూరపియనులు గాని అమెరికనులకు గాని ఇటువంటి వారి ప్రవర్తనను బట్టి మాస్తే-భారతదేశం అనుసరించుతున్న అహింసాసూత్రం యొక్క ఏ అంశాన్ని మిమ్మల్నిచే నైతికమైన హక్కు లేదని తెలుపుతులున్నాను దీని అర్థం భారతదేశం సైన్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వదలుకోవాలని కాదు భారతీయుల నైతిక సూత్రాలకు అనుగుణంగానే, శాస్త్రనిజ్ఞానాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలనటాను ఇంతేగాదు, భారతదేశపు మహాపురుషులు, 'సర్వజీవ రాసులూ ఒకటే' అనే మహా ప్రబోధంచేస్తున్నారు ఈ వాతావరణంలో జీవశాస్త్ర పరిజ్ఞానం పెంపొందటానికి యెంతో అవకాశం వుంది కాని భారతదేశంలో యింతవరకూ, గణితపదార్థ విజ్ఞానశాస్త్రాలు పెంపొందినంతగా, జీవశాస్త్రవిజ్ఞానం పెంపొందకపోవటం విచారకరం

పాకశాస్త్ర సంప్రదాయం

వంట చేయటంలో భారతదేశానికి వున్న సంప్రదాయం చాలాగొప్పది, చైనా, ఫ్రాన్సు, ఇటలీదేశాలుకూడా వంట పాకశాస్త్ర సంప్రదాయంలో భారతదేశాన్ని ముందుచెప్పి తరువాతే చెప్పదగినవి భారతదేశపు వివిధప్రాంతాల భోజన సంబారాలలో నేను కొన్నిటినిమాత్రమే చవి చూచాను నిజంగా, భారతదేశంలో పాకశాస్త్ర పరిశోధనయాత్రకు పూనుకుంటే కనీసం ఒకసంవత్సరమైనా పడుతుంది ఏ కుటుంబీకుడన్నా అతిథిగా ఆహ్వానించితే మిసిమా, యూరపియనులెవరికి ఈ జాతీయభోజనాలు లభించవు, యూరపియనులు ఏయూహాయో రెండో యిచ్చుకుని యే రెస్టురెంటులో పోతే, యూరపియన్ భోజనాన్ని అనుకరించే ప్రయత్నంలో ఒకదరిద్రపు గొట్టు వంట తయారుచేసి ముఖాన చేస్తారు భారతదేశం, శిల్పచిత్రప్రదర్శనాలతోపాటు, పాకశాస్త్రప్రదర్శనాలను కూడా యేర్పాటుచేసి, ప్రపంచప్రజలకు తన సంప్రదాయాన్ని అవగతం చేయగలదని ఆశించుతున్నాను

ఇంతవరకూ నా అతిథులను(భారతప్రజలు) గురించి, చాలా గొప్పగానే మాట్లాడానని అనుకుంటాను ఇప్పుడు కొంచెం మెరుగుగా మాట్లాడతాను మా యూరపియనులు మీ దేశం వచ్చినప్పుడు, మాకు మీ దేశమంతా స్వేచ్ఛగా తిరిగి, చాకిరేవు దగ్గర్నుంచీ పట్నవాసాల విధులదాకా చూడాలనీ, ప్రజలలో తిరగాలనీ అభిలాష వుంటుందని మీరు గమనించాలి ముమ్మల్ని, ఏ మోటారు కారులోనో బంధించి, ఏ ఫ్యాక్టరీలో, యే పరిశోధనాశాలలోనో రివ్వున తీసుకుపోయి వచ్చినవాణ్ణి వచ్చినట్టుగా యింతిటి సంపించి వేయడం మీకు భావ్యంగాదు

నిజం కళాసంపద వున్నదంటూ, మీరు మమ్మల్ని ఏ పాడుబడ్డ కేవాలయాలకో తీసుకుపోయి చూపడిత్తకంటే, స్త్రీ పురుషులు వీధి దివదినం శ్రమపడుతూ అర్థించుకు నే పతిత జీవితాలను చూడనివ్వటం ఉత్తమం పైపడంనివిత్తి జీవితాన్ని సామాన్య ప్రజానీకాన్ని చూసి ఆనందించాలని మాకు అభిలాష వుంటుంది సామాన్య ప్రజలు అతి రాస్యులు కొనంతిమాత్రం చేత ఉపేక్షింపదగినవారు కాదు వ్యవసాయ నిర్వహణలోనూ, చేతి పనులలో యుగయుగాల సాంప్రదాయ సిద్ధమైనది ప్రతిభా విశేషాలు వారి సొత్తు భుక్తులై వున్నవిగదా!

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో కొన్ని చోటల పాపైనా అవాసంగా వుండి అవగతం చేసుకుంటే గాని భారతీయులెవరికీ అర్థంకారనే విషయాన్ని మీరు ప్రపంచానికి చెప్పాలి నా విజ్ఞప్తి యేమిటంటే ఈ దేశంలో మేము వేటిని చూడాలని అభిలషించుతున్నామో వాటిని మాకు చూపించండి

ఇప్పుడు నేను భారతదేశంలో సుమారు చేసిన అల్పకాలమే మళ్ళా మరొక తర్యాయంవచ్చి ఈ దేశంలో రెండు సంవత్సరాలపాటు వుండిపోవాలనుకుంటున్నాను ఆ తరువాతనే, కొద్దివారాల కాపైనా, ఈ దేశంలోని యే విశ్వవిద్యాలయంలో నైనా అధ్యాపకవర్గంలో పనిచేసి, కేవలం ఉపాధ్యాయుణ్ణిగానే కాక విద్యార్థిగా కూడా మెలగి ఈ దేశంలో త్వరితగతిని సంపాదుతున్న శాస్త్రవిజ్ఞాన సంస్కృతిని అవగతం చేసుకోవాలని వుంది

[అలిండియా రేడియో కార్యక్రమంలో]

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

మార్చి 9 వ తేదీ మొదలు 15 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి 18 వరకు రాహువూ 11 నుండి శుక్రునితో (కుంభం) 14 నుండి గురు బుధులతో (మీనం) కుజుడు (తుల) శని (కన్య) చంద్రుడు (కటక, సింహ, కన్య, తులల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

9 శుక్ర సిద్ధ్యాక్ (వసంపదమం) 11 రవి సిద్ధ్యాక్ (షష్ఠాష్టకం) 18 బుధ హెర్షల్ (కేంద్రం) 15 బుధ శని (సమసప్తకం)

మార్కెట్టు మార్పులు

వెండి-బంగారాలూ - ఇనుములూ-నూనెలూ-వాటాల్లో కొద్ది తేడాలూవచ్చ లున్నవి 12 వరకు కొంత పెరిగి మరల 18, 14 15 లో కొంత తిగ్గుదల అగపడుతుంది

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వపాదం)

ఈవారం 11 సాయంత్రం వరకూ గ్రహబలం సంఘంలో ప్రతికూలతలు కాలనూ ప్రయత్నాలకు ఆటంకాలనూ కలిగించకలదు ఆరోగ్యం తిన్నగా యుండదు ఉష్ణాతిశయం బలహీనతా బద్ధకం ఎక్కువగాకలిగే సూచనలున్నవి ఆర్థికంగా చలామణీ కొంత తిగ్గుతుంది కాని 14 మధ్యాహ్నం లోపుగా పొరపాట్లు సర్దుకొని కలుగుతాయి/ డబ్బు చేతికివస్తుంది పరిష్కారాలూ కొనుగోలు విక్రయాలూ వ్రాతలూ ముగించడం మంచిది వారాంతంలో ప్రయాణం మిత్రులవల్ల సంతోషం కలుగుతుంది 15 ఆప్తసమాగమం శుభవార్త

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 9 15 లో పరిష్కారాలూ నూతనయత్నం మాత్రం ముగించడానికి కొంత అనుకూలంగా యుంటుంది పై తేదీలమధ్య ఆరోగ్యవిషయమై కొంత జాగ్రత్త అవసరం ఉద్యోగవృత్తుల్లో ఆసంతృప్తి కలుగుతుంది ఇరుగుపొరుగు వ్యవహారాల్లో ప్రవేశించకుండా యుండడం మంచిది 10, 11 లో భోజన కేయన సౌఖ్యములు సరిగా జరుగవు 12, 18, 14 లో సంఘంలో మనస్సునకు విసుగు కలుగుతుంది వ్యాపారాదులో ఆశాభంగం ఎక్కువ 15 మిత్రసహాయం శుభవార్త

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్రా పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో వ్యాపార వుద్యమ పరిస్థితులు జాగ్రత్తగా గమనించి యుండడం అవసరం ప్రయాణాలకు విఘ్నాలు కలుగుతాయి అధవా జరిగితే కష్ట నష్టాలకు వీలుంటుంది 9 కండ్లు నుంటగా యుంటవి ఇతరులతో సంభాషణల్లో పొరపాట్లు ఎక్కువ 10-11 లో పరిష్కారాలకూ పేటుబడులూ-నూతన యత్నం ముగించండి 12-18 14 క్రమఎక్కువ ఫలం స్వల్పం 15 ఆనారోగ్యం-అసౌఖ్యం

కర్కాటకం(పునర్వసు4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో మ్యాకొన్ని కుటుంబచిక్కులు ఏర్పడివా సర్దుకొనకలుగుతాయి 9 ఆత్మీయులుగువారివల్ల కలవడం కటుగుతుంది ప్రయాణం లాభించకలదు 10 11 లో కుటుంబ పరిస్థితులు మనస్సును తిన్నగాయుంచవు మిమ్ములనుచూచి సహించలేనివారు ఆర్థిక చిక్కులు కలిగించ యత్నం చేస్తారు 12-13-14 లో వ్యవహారాల్లో ప్రతికూలతలో సమాధానాలు కుదురుతవి పరిష్కారాలూ నూతన యత్నం లాభకరం 18 శుభవార్త 15 కొరగాని ఖర్చులూ శ్రమా

(5 వ పేజీ తరువాయి)

లయాలను చూడనివ్వటం ఉత్తమం పైపండినవిత్తి జీవితాన్నీ సామాన్య ప్రజానీకాన్నీ చూసి ఆనందించాలని మాకు అభిలాష వుంటుంది సామాన్య ప్రజలు అతి రాస్యులు కొనంతిమాత్రం చేత ఉపేక్షింపదగినవారు కాదు వ్యవసాయ నిర్వహణలోనూ, చేతి పనులలో యుగయుగాల సాంప్రదాయ సిద్ధమైనది ప్రతిభా విశేషాలు వారి సొత్తు భుక్తులై వున్నవికదా!

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో కొన్ని చోటల పాపైనా అవాసంగా వుండి అవగతం చేసుకుంటే గాని భారతీయులెవరికీ అర్థంకారనే విషయాన్ని మీరు ప్రపంచానికి చెప్పాలి నా విజ్ఞప్తి యేమిటంటే ఈ దేశంలో మేము వేటిని చూడాలని అభిలషించుతున్నామో వాటిని మాకు చూపించండి

ఇప్పుడు నేను భారతదేశంలో సుమారు చేసిన అల్పకాలమే మళ్ళా మరొక తర్యాయంవచ్చి ఈ దేశంలో రెండు సంవత్సరాలపాటు వుండిపోవాలనుకుంటున్నాను ఆ తరువాతనే, కొద్దివారాల కాపైనా, ఈ దేశంలోని యే విశ్వవిద్యాలయంలో నైనా అధ్యాపకవర్గంలో పనిచేసి, కేవలం ఉపాధ్యాయుణ్ణిగానే కాక విద్యార్థిగా కూడా మెలగి ఈ దేశంలో త్వరితగతిని సంపాదుతున్న శాస్త్రవిజ్ఞాన సంస్కృతిని అవగతం చేసుకోవాలని వుంది

[అలిండియా రేడియో కార్యక్రమంలో]

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వపాదం)

ఈ వారంలో మీరు కొన్ని రోజులుగా యోచించుతూ యుండే దూర ప్రయాణాలు జరుగుతవి సమయానుకూలంగా డబ్బుకూడా చేతికి వస్తుంది గౌరవస్థుల ఆదరణా సహాయం మీకు వున్నది కౌటుంబిక వ్యాపార వృత్తుల్లో ముందుకు పోకలుగుతారు సుఖసంతోషకార్యాలు అనుకున్నట్లు సేరవేరుతవి ఉద్యోగ వాతావరణంలో ప్రస్తుతం మార్పులు తలపెటబడ్డు. వ్యాపారాభివృద్ధి మార్గాలు సమగమంగా యుంటవి 11 మిత్రసమాగమం 18 ఆజాగ్రత్త అసౌఖ్యం 15 శుభవార్త

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో కతవారంలో కలిగిన చిక్కులు కొంతవరకు సర్దుకొనకలుగుతాయి ఎటుతిరిగి కోరుకచేరే వ్యవహారాల్లో ప్రతికూల కోరికలకు కొంతవరకు లొంగవలసివస్తుంది కాని అందువల్ల మీగౌరవానికి ఏమిలోటు కలుగదు కుటుంబఖర్చులు పెరుగుతవి 9 పరిష్కారాలకూ 18 ప్రయాణానికీ వ్రాతలకూ గౌరవస్థులను కలవడానికీ మంచిది 10, 11 లో పనులలో జాగ్రత్త అవసరం కీళ్లకూ వ్రేళ్లకూ దెబ్బ తగలవచ్చు

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గ్రహబలం కతవారంలో కన్నా అనుకూలంగా యుండవి 9, 15 ప్రయాణానికీ సంఘవ్యవహారాల్లో ఎక్కువగా జోక్యం కలిగించుకొనడానికీ 10, 11 లో పరిష్కారాలకూ వ్రాతలకూ ఎక్కువ అనుకూలమార్పులు కలుగుతవి 12, 18, 14 లో అన్నిరంగాల్లోనూ జాగ్రత్త అవసరం వాహనాలవల్లా యంత్రాలవల్లా బాధలు కలుగవచ్చు గమనించి ప్రయాణాలు జరుపండి 15 శుభవార్త

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో 9 బద్ధకంవల్ల మీ నిర్వహణంప్రకారం కార్యక్రమం సాగిందలేదు 10, 11 లో లాభకరమైన ప్రయాణాలూ, వ్యాపారాలూ జరుపకలుగుతాయి 12, 18, 14 లో కోర్టుకచేరీ వ్యవహారాలలో కొంత సందేహం కలుగుతుంది కాని అనుకూలంగా పరిష్కారాలు జరుగుతవి 15 ఆరోగ్యభంగం ఆశాభంగం మొత్తం మీద ఆరోగ్య, ఆర్థికపరిస్థితులు గత వారంలోకన్నా మేలుగాయుంటవి

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 11 సాయంత్రం వరకూ మీరుచేసే ఆలోచనలూ, జరిపే కార్యక్రమానికి సంబంధం యుండదు మీ నిర్ణయాలకు అనుకూలంగా పనుచు కోవందువల్ల చిక్కులు కలుగుతవి మనస్సు బలహీనంగా యుంటుంది ఆలోచనలను తగ్గించుకొనండి 12, 13 14 లో ఆరోగ్యం తిన్నగాయుండదు కోర్టువ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది 12 పరిష్కారాలకూ, ప్రయాణానికీ, నూతనయత్నానికీ అనుకూలం శుభవార్త

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో వృత్తివ్యాపారాల్లో కొత్తచిక్కులు ఏర్పడే సూచనలున్నవి అన్నిమనవేరోజులు అని అనుకొనవద్దు మీరుచేసే కొన్ని పనులు ఇతరులకుకొంత చికాకు కలిగించేవిగా నూడా యుంటవి అట్టి విచారాలు కరకు తగ్గించుకొనడం అవసరం 14 సాయంత్రంవరకూ అన్ని రంగాలలోనూ ఓర్పు అవసరం విశ్రాంతి మంచిది వారాంతంలో ప్రయాణం వల్ల మేలు కలుగుతుంది మిత్రులు సంతోషం కలిగించెదరు

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 9 పరిష్కారాలకూ 10, 11 క్రమమీద ప్రయాణం జరుపడానికీ-అవకాశాలు కలుగుతుంది 12 నుండి వారాంతంవరకూ ఆరోగ్యం విషయమై జాగ్రత్త పడడం అవసరం అప్పులు వసూల్లో క్రూరబలం అవసరమైన మానసిక స్థైర్యం - వృథా లోచనలలో కాలం పాడుచేసుకొనడానికీ అవకాశం యిస్తుంది దైవధ్యానం వదలబడ్డు.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో మీ వృత్తి వుద్యమ పరిస్థితులు కతవారంలోకన్న మేలుగా యుంటవి ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది వ్యాపారవృత్తులో కతవారాల్లో కలిగిన లోపాలను సర్దుకొనడానికి అవకాశాలు కలుగుతుంది ఆర్థికంగా ఆపులపహాయం కలుగుతుంది కుటుంబ పరిస్థితులు కూడా మేలుగా యుంటవి స్నేహస్థితి - పేకాటలూ - చదరంగాలూ - మొదలైన కాలక్షేపాలు వదలండి 10 శుభవార్త 15 మిత్రసమాగమం

హోమియోపతిక్

బయోకెమిక్ ఔషధములు తక్కువ ధరలకు దొరకును

మద్రాస్ హోమియోపతిక్ సెంటర్

కాండ్ తాత, మద్రాసు 3

భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మునిసిపల్ కన్సర్వెన్సీ బండ్లకు

పాడుక పద్ధతిమీద 1-4-1952 నుండి 31-3-1953 వరకు 11 ఎద్దులను సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు 20 3-1952-వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు కోరబడుచున్నవి

(2) టెండరు డిపాజిట్టు రు 165/-
(3) మిగిలిన వివరములకు : భీమవరములోని భీమవరము మునిసిపాలిటి కమీషనరుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును

ఆర్ రామానుజులునాయుడు,
కమీషనరు

టెండరు నోటీసు 52-53

గ్రామపంచాయితీ ఆఫీసు, ఈమని

గుంటూరుజిల్లా తెనాలితాలూకా యీమని గ్రామ పంచాయతీకి యీ దిగువ పనులకు యీమని పంచాయతీ ఆఫీసులో 15 3-52 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు పనకు పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే వీలు చేయబడిన టెండర్లు తీసికొనబడును మరియు పనకు పనులకు యీ క్రింద కనపరచిన డిపాజిట్టు మొత్తములను పంచాయతీబోర్డు ఆఫీసులో ముందుగా చెల్లించి అట్టి రసీదును జతపరచవలెను టెండర్లు 15-3-53 తేదీ సాయంత్రము 4½ గం లకు టెండరుదారులుగాని లేక వారియేజంట్లు పనుకులులో గాని పనకు పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే తెరువబడును తదితర వివరములు ఆఫీసుపని చేయుకాలములో తెలిసికొనవచ్చును

పని వివరము.	కనీసపుక్రింద చెల్లించవలసిన మొత్తం.
1 యీమని పంచాయతీ దేవరియాలోని మెయిను రోడ్డుపై పంచాయతీ వారిచే వర్షయిచేయబడు నీళ్ల బండిలో ప్రతిరోజు, రోజు 1½ పాయంత్రము 1 పూట నీళ్లుచల్లుటకు	రు 25/-
2 1952-53 సం॥ నకు పీధి లాంతర్లను వెలిగించుటకు కావలసిన కిరసనాయిలు సప్లయిచేయుటకు	రు. 50/-
3 కొయ్య పాదూసులు సప్లయిచేయుటకు	రు 20/-
4. 1952-53 సం॥ నకు రు 8000/- ఎస్టిమేటు విలువగల రబ్బిషురోడ్లను వేయుటకు	రు 150/-

పంచాయతీబోర్డు ఆఫీసు,
యీమని తేది 5-3-53

(సం) వి పున్నయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

శ్రీకాకుళం సబార్డినేటు జడ్జికోర్టులో

O S 43/44 E P 113/51

వాది & D H కాళ్లపల్లి సుందరరామశాస్త్రి

ప్రతివాదులు J. Ds 1 పాపుకొరా వాసుదేవరావు, 2 యీ కారా యణస్వామి, 3 యీ కృష్ణమూర్తి మైగా కేవ ప్రతివాది -20 కాసూరు, పెంటమ్మ వగయిరా

యీ కేసులో Decree holder కు Judgment debtors వల్ల రావలసిన అమలు మొత్తం దర్మిలాపడ్డి ఖర్చుల వగయిరాలకుగాను J Ds కా॥ యీ క్రింద వివరించిన భూములు వేలంకోర్టువారి యెదుట 14-4-52 తేదీని వేలంకొనబడును వేలంభూముల వివరములు పయికోర్టు సెంట్రల్ నాజరుగారివద్దను, D H గారి అడ్వకేటు గారి ఆఫీసులోను దొరకును కల యవారు వేలంలో పాడుకొనవచ్చును

పిరభుట్టా గ్రామం	లాటు.	వివరం	కాస్తువారు	పర్మితి	upset price fixed by Court.
1	K జ పల్లం	1 to 8	J Ds	యి 8- 0	రు